
మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# మూడ్రోజుల ముచ్చటైన సంక్రాంతి

- రంగవల్లుల అల్లికలు..ముచ్చట గొలిపే గొబ్బెమ్మలు
- హరిదాసుల సంకీర్తనలు..గంగిరెద్దుల విన్యాసాలు
- భోగి మంటల భగభగలు..చక్కెర పొంగలి తీపి వంటలు
- కనుమ పిండి వంటల విందులు..గ్రామీణుల ఆనందాలు
- సూర్య గమనాన్ని తెలిపే మకర సంక్రాతి
- మూడ్రోజుల సంక్రాంతి భోగి పండుగ నేడు

**భూత్పూర్, జనవరి 12, ప్రభాతవార్త :** మూడ్రోజుల ముచ్చటైన పండుగ సంక్రాంతి. ఇంటి లోగిళ్లలో రంగురంగుల రంగవల్లులు, రంగవల్లుల నడుమ ముచ్చట గొలిపే గొబ్బెమ్మలు, హరిదాసుల సంకీర్తనల మేలుకొలుపు, గంగిరెద్దుల విన్యాసాలు, భోగిమంటల భగభగలు, చక్కెర పొంగలి తీపి వంటకాలు, పిండి వంటలు, మద్యం, మాంసాలు సేవనాలు వెరసి గ్రామాల్లో సంక్రాంతి పండుగను గుర్తు చేస్తాయి. సూర్యుడు కర్కట రేఖ నుంచి మకర రేఖన ప్రవేశించడం వల్ల దీన్ని మకర సంక్రాంతి అని పిలుస్తారు. సంక్రాంతి పండుగ ప్రతీ ఏటా పుష్యమాసం దక్షిణాయన ముగింపు మరుసటి రోజున ఆరంభమై మూడ్రోజుల పాటు ఉంటుంది. సంక్రాంతి అంటేనే రైతుల పండుగని చెప్పవచ్చు. ప్రతి ఇంట ధాన్యలక్ష్మి నిండుకుని రైతు చేతినిండా డబ్బులు ఉంటున్న ఏకైక పండుగ సంక్రాంతని చెప్పాలి. మూడ్రోజుల ముచ్చటైన సంక్రాంతిని తొలి రోజు భోగి పండుగని, దీన్నే భోగభాగ్యాల పండుగని చెబుతారు. రెండో రోజు మకర సంక్రాంతి, పులగం పండుగని, తీపి పండుగని, చివరి రోజున కనమ పండుగని పిలుస్తారు. సంక్రాంతిని పట్టణాలలో కంటే గ్రామీణ ప్రాంతా ల్లో ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎంతో ప్రీతిగా నిర్వహిస్తారు. భోగి రోజు ఇంటి ముందర భోగి మంటలు వేసి ఇంట్లోని పాత దుస్తులు, పాత వస్తువుల్ని భోగమంటల్లో వేస్తారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో తిలకాష్ట మంట వేసి దాని కింద తమ కుటుంబ సభ్యుల్ని ఉంచి తిప్పుతారు. చిన్న పిల్లలకు రేగిపండ్లు, నువ్వుల పిండితో తలంటు స్నానాలు చేయిస్తారు. కొత్త దుస్తుల్ని వేసుకుని గాలిపటాలేగురవేస్తారు. హరిలో రంగహరి అంటూ హరిదాసులు సంకీర్తనాలాపనలు చేస్తు మేల్కొలుపుతారు.

## పాలమూరు ప్రాజెక్టు

# ఐదేండ్లలో పూర్తి చేస్తాం

- 12లక్షల ఎకరాలకు నీళ్లను పారించి రైతుల కాళ్లు కడుగుతాం
- లక్ష కోట్లతో ఉమ్మడి పాలమూరు సమగ్రాభివృద్ధి
- ఉమామహేశ్వర, చెన్న కేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన
- బిజినేపల్లిలో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభం
- కార్యక్రమాలకు హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12, ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఈ ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభించి, విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రిజూపల్లి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో కలిసి తిమ్మాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి, నరసాయిపల్లి పాలెం, ఇద్రకల్, సిరిపురం గ్రామాల్లో 33/11 కెవిసబ్ స్టేషన్‌నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శాయిన్‌పల్లిగ్రామంలో 7500 ఎకరాలకు సాగునీరు అందించే మార్కండేయ ఎత్తిపోతల పథకంను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లాను సమగ్ర అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నదన్నారు. రూ.38వేలకోట్లతో మొదలు పెట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల అందరు కూడా ప్రాజెక్టు నిర్మాణ పనుల ను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య యం చేసిన ఈ ప్రాజెక్టును ఈఐదు సంవత్సరాల్లో పూర్తిచేసి 12లక్షల ఎకరాలకు –మిగతా4లో..



గజమాలతో డిప్యూటీ సీఎం, మంత్రి జూపల్లి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## పథకాల అమలుకు

# సన్నద్ధం కావాలి

**అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలి**
**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**
**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై సమీక్ష**



హాజరైన అధికారులు (ఇన్‌సెట్లో) సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపథకాల ముఖ్య ఉద్దేశాలు, విధి విధానాలు క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభలు నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, డిటిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎంపిఓలు, ఏపిఓలు, ఈసిలు, ఎంపిఓలు, గృహనిర్మాణ డిఈలు, ఏఈలతో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి ఈనెల 10న హైదరాబాద్ లోని సచివాలయంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో సమావేశంలో నిర్దేశించిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు ఈ నెల 26(గణతంత్ర దినోత్సవం)న ప్రభుత్వం పేదల కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నాలుగు పథకాల అమలుపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన గ్రామ సభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని మండల నోడల్ అధికారులను, ఎంపిడిఓలు, తహశీల్దార్ మండల వ్యవసాయ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. గ్రామ స్థాయిలో టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో ప్రభుత్వ నిబంధనల ననుసరించి ఎంపిక చేసిన అర్హులైన ముసాయిదా జాబితా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ, వార్డ్ సభలలో చదివి వినిపించి అర్హుల జాబితా తయారు చేయాలని, గ్రామ సభలలో అభ్యంతరాలు ఉంటే స్వీకరించి 10 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు ఈ నెల 21 నుండి 25 వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు గ్రామసభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు.

**రైతు భరోసా ..**

రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని, రెండు విడతలుగా 6000 రూ.లు చొప్పున డి.బి. టి పద్ధతి లో సాయం అందించటం జరుగుతుందని తెలిపారు భూభారతి (ధరణి) పోర్టల్లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందుతుందన్నారు. ఇళ్ల లేదా కాలనీ లుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ లే అవుట్‌లు, రొడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాంలకు, మైనింగ్‌కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో ఉండి సాగుకు అనువుగా లేని భూములు వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించాలని అన్నారు. ఇందుకు మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, డి. టీ.సి.పి లే అవుట్ లు, పెండింగ్ లే అవుట్ లు పరిశీలించాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములు గుర్తించేందుకు రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి టీమ్ గా వ్యవహరిస్తారు. తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారని అన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా (ఒక్కో విడత రూపాయల 6000 చొప్పున) సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్న భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలై ఉండి, ఉపాధి హామీ పథకం కింద 2023 2024 సంవత్సరానికి కనీసం 20 రోజులైనా పనిచేసిన వారు ఈ పథకానికి అర్హులని ఆమె తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి కూలీల జాబ్ కార్డు దారుల జాబితా ఆధార్ సీడింగ్ చేసి అందించటం జరుగుతుందని అన్నారు. ముసాయిదా జాబితాను గ్రామ సభలో చదివి వినిపించి ఆమోదం పొందాలని అన్నారు.

**కొత్త రేషన్ కార్డులు...**

కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనకు మండల స్థాయిలో ఎంపీడీవోలు పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు ప్రక్రియకు బాధ్యులని, ఆ తర్వాత జిల్లాస్థాయిలో కలెక్టర్ (రెవెన్యూ అదనపు కలెక్టర్), జిల్లా సివిల్ సప్లై అధికారి పర్యవేక్షకులుగా ఉంటారని తెలిపారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డు సభలో ప్రదర్శించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారని, ఆమోదించిన లబ్ధిదారుల జాబితాను మండల, మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్ లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. ఆ జాబితా ను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి చెందితే సీసీఎస్ లాగిన్ కు పంపుతారని, ఫైనల్ లిస్ట్ ప్రకారం సిసిఎస్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారని ఆమె తెలిపారు. అయితే రేషన్ కార్డు లలో సభ్యుల –మిగతా4లో..

# ప్రజా ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం..చేసేదే చెబుతాం..

**యుద్ధప్రాతిపదికన పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం**
**అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**బిజినేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రూ.76.95కోట్ల 7310 ఎకరాలకు సాగునీరు అందించే మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డితో ముఖ్యఅతిథిగా మల్లుభట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. పాలమూరు జిల్లాకు త్రాగు, సాగు నీరు అందించడానికి కృష్ణా నదిలో ఉన్న ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవడానికి ఎంత ఖర్చు చేయడానికి అయినా ప్రజా ప్రభుత్వం వెనకాడదని ఆయన తెలిపారు. రూ. 38వేల కోట్లతో మొదలుపెట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. రాబోయే రోజుల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తాం, చేసేదే చెబుతాం, అని మనసుపెట్టి పనిచేసి రానున్న ఐదు సంవత్సరాలలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు ఇవ్వదని దుష్ప్రచారం చేసిన రాజకీయ నాయకుల చెంపలు చెల్లుమనే విధంగా రైతు భరోసా పెట్టుబడి పదివేల నుంచి రూ.12 వేలకు పెంచుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇవ్వబోతున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని, ఈనెల 26 నుంచి ప్రక్రియ మొదలు కాబోతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచితంగా 200 యూనిట్ల కరెంటును గృహ జ్యోతి పథకం ద్వారా గత మార్చి ఒకటి నుంచి ఇస్తున్నామని, డిస్కంలో పై భారం పడకుండా ప్రజా ప్రభుత్వం ఆ డబ్బులను చెల్లిస్తున్నారు .రైతులకు పంట నష్టపరిహారం చెల్లించడంతో పాటు పంట బీమా, రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందన్నారు. పైరవీలు లేకుండా, దళారుల బెడద లేకుండా అవసరం ఉన్నచోట అడిగిన రైతులకు సకాలంలో ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వాన్నిదేనని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో భాగంగా నిర్మాణం చేపడుతున్న ప్రాజెక్టులకు 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. 123 జీవో కింద నిర్వాసితులకు ఎకరానికి ఐదు లక్షలు రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్న గత కేసిఆర్ సర్కార్ అనే తెలిపారు. భూ సేకరణ నిధులను ప్రాధాన్యత క్రమంలో నిర్వాసితులకు విడుదల చేస్తాం అని, ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీని సంపూర్ణంగా అమలు చేస్తామని చెప్పారు. సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణం చేయబోతున్నమని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలని వడ్డీ లేని రుణాలు ఏడాదికి రూ. 20వేల కోట్లు, ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు ఇస్తామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలి అని ఆకాంక్షించారు. సీఎల్పీ నేతగా పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చాను. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతులు అడిగిన వెంటనే ట్రాన్స్ఫారాలు అందజేయడం ఈ ప్రజా ప్రభుత్వంలోని జరుగుతుందని తెలిపారు. పాలమూరు అభివృద్ధికి ఏడాదికి రూ.20వేలకోట్ల చొప్పున, రానున్న ఐదు సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సంవత్సరం నుండి మార్పుకు నాంది పలకాలని, దుబారా ఖర్చులను మానుకొని పిల్లలను ఉన్నత విద్యావంతులను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సాంస్కృతికశాఖ మంత్రిగా ప్రతి ఒక్కరూ తెలంగాణ సాంప్రదాయాలను పాటించాలని సూచించారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూప్రజా ప్రభుత్వంలో రైతంగానికి విద్యుత్ అవసరాలను తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన నూతన విద్యుత్ ఉప కేంద్రాలను వెంటనే పూర్తి చేసి రైతాంగానికి అందుబాటులో తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వానికి రైతాంగానికి –మిగతా4లో..



మోటార్లకు పూజలు చేస్తున్న మంత్రి జూపల్లి



మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ పంపులను ప్రారంభిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

## విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యంపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

**క్రీడలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జనవరి 12 ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయిలో ఆడే క్రీడలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు అవుతాయని విద్యార్థులు చదువుతూ పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారిం చాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా యువతలో క్రీడా నైపుణ్యాల ను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలను చేపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరితగతిన నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలను అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలోని పెద్దలు సహకరించి ఏకగ్రీవ గ్రామాలను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్యపు రెడ్డి, రఘు ప్రసాద్, మాజీ జెడ్పీటిసిలు సోలిపురం రవీందర్ రెడ్డి, రమేష్‌గౌడ్, వెంకటస్వామి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జయంతి అందరూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## మాజీ ఎంపీ మందా

# జగన్నాథం ఇకలేరు..

- రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో గొప్ప పేరున్న నేత
- నాలుగుసార్లు నాగర్‌కర్నూల్ ఎంపీగా సేవలు
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు, నాయకులు



మంద జగన్నాథం ( ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్‌లో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా ఆరోగ్యం విషమించడంతో కన్ను మూశారు. ఆయనమరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు, రాజకీయ నాయకులు సంతాపం తెలుపుతున్నారు.

**రాజకీయ ప్రస్థానం :** మందా జగన్నాథం 1951మే22న నాగర్‌కర్నూల్ జిల్లా ఇటిక్యాలలో జన్మించారు. ఆయన తండ్రి పెద్ద పుల్లయ్య. మందా వైద్య విద్యలో ఎంఎస్ పూర్తి చేసి తదనంతరం రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1996లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా నాలుగు సార్లు సేవలందించిన మందా జగన్నాథం తొలిసారిగా 1996లో టీడీపీ నుంచి ఎంపీగా గెలుపొందారు. 1999, 2004లోనూ తెలుగుదేశం టికెట్‌పై విజయం సాధించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009లో తిరిగి నాగర్‌కర్నూల్ ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ చేరి పార్లమెంట్ స్థానం నుంచి తిరిగి పోటీ చేయగా ఓటమి చవిచూశారు. 2019లో మందాకు ఎంపీ పార్టీ టికెట్ కేటాయించలేదు. ఈ నేపథ్యంలో 2022లో రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్‌ను నియమించారు. 2023లో బీఆర్ఎస్‌ను వీడి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ టికెట్ దక్కకపోవడంతో మాయవతి సమక్షంలో 2024 ఏప్రిల్‌లో బీఎస్పీలో చేరారు. మందా జగన్నాథం సతీమణి సావిత్రి. దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

- 26నుంచి రేషన్ కార్డుల పంపిణీ
- రైతు భరోసా ఎకరాకు రూ.12వేలు
- ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో కట్టినవే..
- పదేండ్లలో బీఆర్ఎస్ ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లివ్వలే
- నాగర్‌కర్నూల్ జనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి కాంగ్రెస్ శ్రేణులు తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కె.రాజేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జనసభ కార్యక్రమంలో మాట్లాడారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ స్వీప్ క్లీన్ చేయాలని, ప్రజా పాలనలో మీరందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 26నుంచి పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. 48లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహవిద్యుత్ అందిస్తున్నామని, రాష్ట్రంలో 28లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్తును అందించి ఏటా రూ.12వేల కోట్ల రూపాయలు ప్ర భుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తున్నదని చెప్పారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేయబోతున్నామని, ప్రతి లబ్ధిదారుడికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామన్నారు. రైతు భరోసాకు 8400 కోట్ల రూపాయలకు పైబడి వెచ్చిస్తున్నామని, 2వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కూలీలకు ఏటా 12వేల రూపాయలు అందజయబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.66వేల కోట్ల రూపాయలు, వడ్డీలు చెల్లించామన్నారు. ఎన్నికల ముందు రుణమాఫీ అమలు చేస్తామని చెప్పినట్టుగానే 22వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇంటగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేస్తున్నామని, గురుకుల హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి 40శాతం డైట్ చార్జీలు, 200కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని, వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని చెప్పారు.

కృష్ణా గోదావరి నది జలాలపై ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ఒక ఎకరానికి కూడా అదనంగా నీరు ఇవ్వలేదన్నారు. 1,25,000 కోట్ల రూపాయలతో నిర్మాణం చేశామని బిఆర్ఎస్ నాయకులు గొప్పగా చెప్పుకుంటున్న కాళేశ్వరం కృంగిపోయిందన్నారు. 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులు తీసుకురాలేదని, పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని దుయ్యబట్టారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# గోపన్‌పల్లిలో ఉచిత మెడికల్‌క్యాంపు

**క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి**



మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి

**దేవరకద్ర, జనవరి 12 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెడికల్‌క్యాంపు విజయవంతం అయింది. స్థానికుడైన కాంగ్రేస్ సీనియర్ నాయకుడు ఎస్. సురేందర్‌రెడ్డి వివేకానంద జయంతి సందర్భంగా తన తల్లితండ్రులు జ్ఞాపకార్థం ఈ మెడికల్‌క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి సతీమణి కవిత ముఖ్యఅతిథిగా హాజరై క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా కవితను సురేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ క్యాంపులో రోగులను వైద్యులు పరిక్షించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే గ్రామంలో జరిగిన వివేకానంద జయంతి వేడుకల్లో కూడ ఎమ్మెల్యే సతీమణి కవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రేస్ పార్టీ మండలాల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డిలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించాలి



పోటీలను ప్రారంభిస్తున్న గడ్డమీద శ్రీనివాసులు

**ఆత్మకూరు జనవరి 12 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మూడు రోజులు పాటు నిర్వహించనున్న క్రికెట్ పోటీలను టిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటణంలోని బీసీ కాలనీలో క్రీడలను పెంపొందించేందుకుగాను గత కొన్ని సంవత్సరాలుగా క్రీడాకారులను ఉత్తేజపరుస్తున్నట్లుగా ఆయన వివరించారు. ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు క్రికెట్ పోటీల్లో పాల్గొని స్నేహభావాన్ని పెంపొందించే విధంగా తమ వంతు ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్టు తో పాటుగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని ఆయన ఈ సందర్భంగా యువకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ ప్రముఖులు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా



బాధితుని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావుల

**కొత్తకోట జనవరి 12 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన బాజ రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి భాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బాధితులకు ఆర్థిక సాయం చేసి భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అయన వెంట గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ యాదయ్య సాగర్, వనపర్తి నందిమల్ల అశోక్, బాజ గిరన్న, గ్రామ అధ్యక్షులు హోటల్ రాజు, రావుల గోపాల్ రెడ్డి, గోవర్ధన్, కుర్మయ్య, సాయిలు, ధనుష్, మొగులయ్య, కొత్త నర్సింహ, నరేందర్ రెడ్డి, నక్క రాములు, బాబు, డీకే లక్ష్మయ్య, నాగన్న, బురాన్ కార్యకర్తలు ఉన్నారు.

# ఆరేపల్లిలో రక్తదాన శిబిరం విజయవంతం



ఆరేపల్లి గ్రామంలో రక్తదానం చేస్తున్న యువకులు

**ఆత్మకూరు జనవరి 12 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఆదివారం రోజు స్వామి వివేకానంద స్వామి 163 వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బాలు మాట్లాడుతూ మానవ సమాజంలో రక్తదానం అతి ముఖ్యమైనదని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందుగా గ్రామంలోని వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్వామి యూత్ సభ్యులు ఆరేపల్లి గ్రామస్తులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుమలనాథ స్వామి కళ్యాణోత్సవం



తిరుమలనాథస్వామి ఆలయం

**బాలానగర్ ,జనవరి 12 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం పెద్దరేవెల్లి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమలనాథ స్వామి కళ్యాణోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ సాధు వెంకటరెడ్డి దంపతులు అంగరంగ వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రథోత్సవం, మంగళవారం బండ్లు తిరుగుట, బుధవారం చక్రతీర్థం కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాలలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా ఆయన కోరారు. తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో పెద్దరేవెల్లి గ్రామానికి చెందిన జైబాబు చారి తిరుమలనాథ స్వామి ఆలయానికి పూజా హారతి మిషన్ బహుకరించారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# జియంఆర్ యువసేన క్రీడా పోటీలు ప్రారంభం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

**కొత్తకోట జనవరి 12 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో సంక్రాతి పండగ దినాన్ని పురస్కరించుకొని జియంఆర్ యువసేన ఆధ్వర్యంలో గ్రామస్తులకు క్రీడా పోటీలను కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు శివ యాదవ్ ప్రారంభించారు. గ్రామంలో యువకులకు, మహిళలకు అన్ని రకాల ఆటపోటీలు నిర్వహించారు. సంక్రాతి పండగ సందర్భంగా యువకులకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆదివారం యువకులకు కబడ్డీ పోటీలను టాస్క్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ ఆటపోటిల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతుల ప్రదానం ఉంటుందని శివ యాదవ్ తెలిపారు. బహుమతుల ప్రధానోత్సవనికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు గ్రామంలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుద్దారం నర్సింహా, దస్తగిరి, శ్రీధర్, శాంతి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్వామి ఆశయ కోసం యువత కృషి చేయాలి



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**ఆత్మకూరు జనవరి 12 ప్రభాతవార్త :** దేశవ్యాపితంగా వివేకానంద స్వామి ఆశయాలను సాధించి దేశానికి నిజమైన సేవ చేసేందుకు యువత తమ వంతు కృషి చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివేకానంద స్వామి ఆశయాలను సాధించేందుకు బీజేవైఎం యువతను ప్రేరేపిస్తుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మూలమల్ల ఆరేపల్లి జూరాల మోట్లంపల్లి తదితర గ్రామాలలో ఆదివారం రోజు జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ ,భూపాల్ యాదవ్ ,అనిల్ గౌడ్, అనిల్ యాదవ్ ,ఎల్లన్న తదితరులు పాల్గొనగా మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మాత్రం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం తరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# తిరుచ్చివాహనంపై స్వామివారి ఊరేగింపు

**-అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారు -స్వామివారిని దర్శించుకొని తరించిన భక్తులు**



తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**దేవరకద్ర, జనవరి 12 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవి భూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చి సేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటూరు,కూచూరు రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

**ప్యాచ్‌లతో సరిపెడుతున్న అధికారులు**



గుంతలమయమైన రోడ్డు

**నవాబుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** గత పది సంవత్సరాల నుండి కూచూరు ఇప్పటూరు రోడ్డుకు మోక్షం లభించడం లేదని రోడ్డు మొత్తం కంకర తేలి గుంతలమయంగా మారడంతో దాదాపు 15 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అధికారులు తూతూ మంత్రంగా కంకర తేలిన రోడ్డుకు అక్కడక్కడ గుంతలు కనిపించిన చోట మాత్రమే ప్యాచ్‌లు వేసి చేతులు దులుపుకుంటున్నారని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రుద్రారం గేట్ నుంచి హనుమసానిపల్లి కూచూరు మల్రెడ్డిపల్లి ఇప్పటూరు కారూరు కు వెళ్లే రోడ్డు సుమారు 10 కిలో మీటర్ల మేర అధ్వానంగా మారింది. ఈ రోడ్డు ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల నిమిత్తం భారీ వాహనాలు తిరిగి గుంతలు ఏర్పడి కంకర తేలి వాహన చోదకుల సహనాన్ని పరీక్షిస్తోంది. ఈ రోడ్డుపై ప్రయాణం సాగిస్తే ఒళ్లు హూనమవ్వడమే కాదు, వాహనాలు కూడా మరమ్మతులకు గురవుతాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఎంత జాగ్రత్తగా బండి నడిపినా కంకర తేలిన రోడ్డుపై పడి ప్రమాదాలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు పది గ్రామాలకు పైగా వెళ్లడా నికి ఇదే ప్రధాన రోడ్డు మార్గం. ఈ రోడ్డు మార్గాన పల్లెలు ఎక్కువగా ఉండటంతో నిత్యం ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు తదితర వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. ఎక్కువగా రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి వెళుతుంటారు. అంతేకాకుండా బుధవారం, ఆదివారం సంత రోజులు ఇతర ప్రత్యేకమైన పండుగ రోజుల్లో అయితే ఈ రోడ్డుకంకర తేలిపోయి గుంతలమయమ వడంతో ప్రయాణం సాగించాలంటే అవస్థలు పడుతున్న ట్లు వాహన చోదకులు వాపోతున్నారు. జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గానికి అధిక మొత్తంలో గ్రామీణ రోడ్లకు నిధులు కేటాయిస్తూ గత ప్రభుత్వంలో చేయలేని రోడ్ల పనులను శరవేగంగా అయ్యేలా చూస్తున్నారని అభివృద్ధి పథంలో గ్రామాలను తీర్చి దిద్దుతున్నారని అదేవిధంగా రుద్రారం నుంచి కారూర్ ఇప్పటూరు వెళ్లే రోడ్డుకు కూడా మోక్షం కలిగిం చాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీఐ పిసి మద్దూరు మండల కమిటీ అధ్యక్షుడుగా పిల్లి వెంకటప్ప



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**మద్దూర్, జనవరి12 ప్రభాతవార్త:** నారాయణపేటజిల్లా, మద్దూరు మండల కేంద్రంలో ఆదివారం రోజు నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌టిఐపిసి మద్దూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ హాజరయ్యారు. మద్దూరు మండల అధ్యక్షుడిగా పిల్లి వెంకటప్పని అలాగే ఉపాధ్యక్షులుగా మురళీ, ప్రధాన కార్యదర్శిగా డబ్బా రాము, కార్యదర్శిగా రవినాయక్, యూత్‌కన్వీనర్‌గా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్టీఐ పిసి రాష్ట్రఅధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామగ్రామాన సమాచారహక్కు చట్టం గురించి ప్రజలకు, మరీ ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రజా పాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి వివేకానం !

**చిన్నంబావి ఎస్సై జగన్మోహన్**



వివేకానంద జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నంబావి, జనవరి 12 ప్రభాతవార్త :** యువత దేశ రక్షణ కోసం లేదా సమాజ సేవకైనా పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని చిన్నంబావి మండల ఎస్సై జగన్మోహన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ ఆధ్వర్యంలో వివేకానంద 163 వ జయంతి వేడుకలో ఎస్సై జగన్మోహన్ పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో యువత అందరూ కుల, మతాలకతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, సామాజిక స్ఫూర్తిని అలవర్చుకొని కలిసి, మెలిసి ఐక్యతగా సాగాలని పిలుపునిచ్చారు. యూత్ అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రజిని బాబు లు మాట్లాడుతూ.. సామాజిక సేవకు యువత ముందుకు రావాలని, గత 17 సంవత్సరాలుగా యూత్ ఏర్పాటు చేసి గ్రామంలో యువతకు చైతన్యాన్ని తీసుకు వచ్చామని, త్వరలోనే రెండు, మూడు రోజుల్లో నూతన యూత్ కమిటీ ఏర్పాటుకు గ్రామ యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రజిని బాబు, ఉపాధ్యక్షులు పెరుమాల శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పూజారి నరసింహ యాదవ్, గ్రామ యువకులు సాయి శంకర్, బిచ్చన్న, బొల్లు శ్రీనివాస్, రాముడు, యుగంధర్, పెరుమాల వెంకటేష్, కిరణ్ కుమార్, బొల్లు కుర్మయ్య, కరాల రమేష్, శంకర్, కేశవులు, మధు గౌడ్, కొమ్ము రమేష్ యాదవ్, నక్క నరసింహ, పోగుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాతపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు

**మూడు రోజుల ఉత్సవాలతో కిటకిటలాడనున్న ఆంజనేయ స్వామి ఆలయం**

**నైవేద్యం స్వామివారికి కోళ్లు, మేకలు**





ఉత్సవాల కోసం మరమ్మతులు చేస్తున్న దృశ్యం

**పెబ్బేరు జనవరి 12 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో చింతలకుంట ఆంజనేయస్వామి వందల సంవత్సరాల నుంచి ఇక్కడ సంక్రాంతి పర్వదిన సందర్భంలో మూడు రోజుల ఉత్సవాలు ఘనంగా జరుపబడతాయి. అందులో భాగంగా స్వస్తి శ్రీ చంద్రమాన క్రోధినామ సంవత్సర ఉత్తరాయణం హేమంతఋతువు పుష్యమాసం కృష్ణపక్షం సోమవారం రోజు స్వా మివారికి అభిషేకం, మహ మంగళహారతి. మంగళవారం స్వామివా రికి అలంకరణ, ఊరేగింపుతో పూజలు జరపబడతాయని ఆలయ పూజారి వెంకటేశ్వర్లు తెలియజేశారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి ఇక్కడ ఘనంగా పూజలు నిర్వహిస్తారని స్వామివారికి కోళ్లు, మేకలు, కల్లుతో నైవేద్యం సమర్పిస్తారని ఆలయ అర్చకులు తెలి యజేశారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే చింతలకుంట అంజన్న ఆలయ రహదారి బిటికి నోచుకోవడం లేదు ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోని ఎంతో ప్రసిద్ధి చెందిన ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉన్నప్పటికీ సౌకర్యాల కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి ఇక్కడ ఆలయంలోని ఆంజనేయస్వామికి ఒక ప్రత్యేకత ఉంది. చింతలకుంట అంజన్నకు నైవేద్యంగా మాంసం, కల్లు పెట్టడం ఇక్కడ ఆచారం ప్రతి ఏడాది సంక్రాంతి పండగ రోజు మూడు రోజులపాటు ఇక్కడ ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతాయి. ఉమ్మడి జిల్లాతో పాటు సమీప ప్రాంతాల నుంచి వేలాదిమంది ప్రజలు చింతలకుంట అంజన్నను దర్శించుకుంటారు. కోళ్ల పొట్టేలతో భక్తులు కుటుంబ సభ్యులతో బంధువులతో వచ్చి దావత్ లో చేసుకుంటారు. పాతపల్లి పెబ్బేరు కొల్లాపూర్ ప్రధాన రహదారి నుంచి ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది ఈ రోడ్డు ఆలయంతో పాటు రైతుల పంట పొలాలకు వెళ్లే దారి గుంతలమయం అయ్యింది. గత బిఆర్ఎస్ 10ఏళ్ల పాలనలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అప్పటి మంత్రి దృష్టికి తీసుకుపోయినప్పటికీ మంజూరు చేయలేకపోయా రు. పచ్చని పొలాల్లో చెరువు కట్ట దగ్గర వెలసిన చింతలకుంట అంజన్న ఆలయానికి బీటీ రోడ్డు వేస్తే భక్తులకు, వాహనదారులకు, రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. చెరువు కట్ట సమీపంలో 10 లక్షలతో వేసిన కల్వర్టు నాసిరకంగా వెయ్యడంతో కాల్వట్టు పూర్తిస్థాయిలో వేయకపోవడంతో చెరువు నీరు అలుగులో దాటుకొని ప్రజలు భక్తులు వెళ్లాల్సి ందే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లోనైన చింతలకుంట అంజన్న రహదారి బీటీకి నోచుకుంటుందా అని భక్తులు పాతపాల్లి గ్రామస్తులు అంటున్నారు. ఉత్సవాల సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని సంప్రదించగా బాత్రూంల కోసం ఐదు లక్షల రూపాయలు వెంటనే తక్షణ సాయం చేశారని గ్రామస్తులు మాజీ సర్పంచ్ తెలియజేశారు. ఆ పనుల కోసం ఆదివారం రోజు భూమి పూజ చేశామని వారు తెలియజేశారు. త్వరలో పాత పల్లి రోడ్డు నుంచి గుడి దగ్గర రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు కూడా త్వరలో అమలు చేస్తానని ఎమ్మెల్యే మాట ఇచ్చారని ఎమ్మెల్యే అన్ని విధాలుగా మాకు సహకరిస్తున్నారని గ్రామస్తులు తెలియజేశారు.

**గత పాలకుల దృష్టికి తీసుకొచ్చిన ఫలితం లేదు : మాజీ సర్పంచ్**

కోరిన కోరికలు చర్చి చింతలకుంట అంజన్న ఆలయ అభివృద్ధికి సాధ్యమైనంత వరకు కృషి చేశామని పాతపల్లి మాజీ సర్పంచ్ రవీంద్రనాయుడు పేర్కొన్నారు. పాలనలో అప్పటి మంత్రి దృష్టికి బిటి రోడ్డు వేయాలని పలుమార్లు తీసుకుపోవడంతో మంజూరు చేయలేదన్నారు. చెరువు దగ్గర వేసిన కాల్వట్టు కూడా పూర్తిస్థాయిలో వేగపోవడంతో నాసిరకం నిర్మాణాలతో వేశారని ఆరోపించారు. భక్తులు రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుంది. ఆలయానికి బీటు రోడ్డు నిర్మాణం కోసం ప్రస్తుత ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి దృష్టికి తీసుకుపోయి బీటి రోడ్డు నిర్మాణం చేపడుతామని పేర్కొన్నారు. ఆలయానికి బీటు రోడ్డుతో పాటు తమ గ్రామ అభివృద్ధి కూడా ప్రజా పాలనలో పూర్తి చేస్తామని పాతపల్లి మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు తెలియజేశారు.

# యువతకు స్ఫూర్తి వివేకానందుడు



నివాళులర్పిస్తున్న నెల్లికొండి గ్రామస్తులు

**చిన్న చింతకుంట, జనవరి 12 ప్రభాతవార్త:** నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందుడు అని బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబిరాజు, నియోజకవర్గ నాయకులు కురువ రమేష్‌లు అన్నారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని 162 వ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పర్దిపూర్ గ్రామంలో వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నెల్లికొండి గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీ వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# భజనపరులకు అల్పాహార ప్రసాద వితరణ



ప్రసాద వితరణ చేస్తున్న జెట్టి నరసింహ్మారెడ్డి

**దేవరకద్ర, జనవరి 12 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం నగర సంకీర్తన భజనపరులకు అల్పాహార ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకద్రలో గత కొన్ని రోజులుగా పట్టణ క్షేమంతో పాటు లోకకళ్యాణం కోసం పట్టణానికి చెందిన భజనపరులు ప్రతిరోజు తెల్లవారుజామున నగరసంకీర్తన పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వారికి స్థానికుడైన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి ఈ అల్పాహార ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజనపరులు, పురోహితులు. గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ధన్వాడ, జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ధన్వాడ మదాసి కురువసంఘం భవనం దగ్గర కుల సంఘల నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ, కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కురువ మొగులప్ప, కురువ బాలు, కొల్లంపల్లి సాయిబాబా, రాజు, కురువ నవీన్ రంగలి నర్సిములు, కొత్తపల్లిహన్మంత్, కార్తీక్, రాము, కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# క్రికెట్ పోటీలను ప్రారంభించిన రావుల



క్రీడలను ప్రారంభించిన మాజీ ఎంపీ రావుల

**వనపర్తి క్రైమ్ జనవరి 12 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం కిష్టగిరి గ్రామంలో సంత్ సేవాలాల్ క్రికెట్ పోటీలను రావుల చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించి బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఓటమి గెలుపులు సమానంగా స్వీకరించి గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు. క్రీడల వల్ల ఐక్యత, మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహ బహుమతులు ప్రకటించి ఉత్సాహపరిచారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలు పొందిన శంకర్ నాయక్, మోహన్ నాయక్ లను సన్మానించారు. రావుల చంద్రశేఖరరెడ్డి ఆయన వెంట నందిమల్ల అశోక్, ధర్మా నాయక్, కృష్ణా నాయక్. పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

**దేవరకద్ర, జనవరి 12 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవరకద్రతో పాటు గోపన్‌పల్లి, కౌకుంట్ల మండల కేంద్రంలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్రలో వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కౌకుంట్లలో కూడ వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే గోపన్‌పల్లిలో కూడ వేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే నివాసంలో వార్త నపత్రిక ఐ న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రవికుమార్ , మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్ కుమార్, నర్వ మగనూరు మండలాల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఆనంద్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు జుట్ల అంజప్ప, కోరి నరసింహ,రాము, రవి ,పాత్రికేయులు తిరుపతి వెంకటేష్, గోవింద్, రాఘవేంద్ర, మాగనూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ కోసం పోస్టర్ ఆవిష్కరణ

**గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**


టెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

**గద్వాల, జనవరి 12 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న గురుకులలో 5 వ, 6వ, 9వ తరగతిలో మిగిలిన సీట్ల ప్రవేశ పరీక్ష పోస్టర్ ను గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల గద్వాల్ ప్రిన్సిపాల్ కాశపోగు రాజు, వైస్ ప్రిన్సిపాల్ రామ్మూర్తి, కల్యాణి, శశిధర్, నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్వాల్ తాలూకాలో ఉన్న అన్ని గ్రామాల అధికారులకి సమాచారం ఇస్తానని వారిచేత అర్హత గల పిల్లల తల్లి తండ్రులకి సమాచారం అందిస్తామని అన్నారు. అర్హత గల పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లలను అప్లికేషన్ ను ఫిబ్రవరి ఒకటవ తేదీ లోపు గురుకుల వెబ్ సైట్ లో ఆన్లైన్ దరఖాస్తు చేసు కోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుంది. ఎంపిక అయినా విద్యార్థులకి నాణ్యమైన ఉచితం విద్య, భోజన వసతి, దుస్తులు ఆంగ్ల విద్య అందిస్తామని ప్రిన్సిపాల్ రాజు అన్నారు.

## ప్రతిరోజు వాకింగ్ చేయాలి :ఎమ్మెల్యే


విజేతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, జనవరి 12 ప్రభాతవార్త :** వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం, వాకింగ్, యోగ చేయడం అలవాటుగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట స్టేడియం నందు మార్నింగ్ వాక్ లో భాగంగా వాకింగ్ (నడక) పోటీలను ఏర్పాటు చేశారు. వయస్సుల వారీగా నాలుగు కేటగిరులుగా విభజించి వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. 4050 ఏళ్ల వయస్సు మధ్య వారికి పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి ఎల్.చందునాయక్, ద్వితీయ బహుమతి భాస్కర్, తృతీయ బహుమతి నాగ గెలుపొందారు. 30 40 ఏళ్ల మధ్య వయస్సు గలవారిలో ప్రథమ బహుమతి నారాయణ, ద్వితీయ బహుమతి హన్మ, తృతీయ బహుమతి స్వామి గెలుపొందారు. 5060 ఏళ్ల మధ్య వయస్సు గల వారిలో ప్రథమ బహుమతి నిరంజన్, ద్వితీయ బహుమతి స్వామినాథ్, తృతీయ బహుమతి బిచ్చనాయక్ లు గెలుపొందారు. పదిహేను సంవత్సరాలలోపు చిన్నారులకు రన్నింగ్ పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి వరుణ్ చౌహాన్, ద్వితీయ బహుమతి హర్షిత్, తృతీయ బహుమతి రేవంత్ రాథోడ్ లు గెలుపొందారు. గెలుపొందిన వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయం నందు శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కాసేపు వాకింగ్ చేయడం వల్ల ఎముకలు గట్టి పడడం, కండర శక్తి పెరగడం, గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుందన్నారు. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరానికి చెమట పట్టేలా నడవటం వల్ల బాడీలోని వ్యర్థాలు బయటకు వెళ్లడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, మధుమేహం, పక్షవాతం, బీపీ లాంటి వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చునని అన్నారు. వాకర్స్ సభ్యులను మరింత ప్రోత్సహించడానికి ఈ నెల 24న టీ షర్ట్స్ అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భగీరనాథ్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి నాగేశ్వర్ రావు, గౌరవాధ్యక్షుడు చందునాయక్, గౌరవ సలహాదారులు నర్సోజి, ఎంపీడీవో రాఘవులు, బషీర్, ఖదీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ**


బహుమతులు అందజేస్తున్న బి కృష్ణ

**వనపర్తి క్రైమ్ జనవరి 12 ప్రభాతవార్త :** సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను ప్రజలు జరుపుకుంటారని, సరదాల సంక్రాంతిగా కూడా ఈ పండుగను భావిస్తారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాలరోడ్డులో ఉన్నడబుల్ బెడ్రూం కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నివాసం ఉంటున్న మహిళలు ముగ్గులు వేసి ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, బలరాం వెంకటేష్, జర్నలిస్ట్ నిరంజన్, గన్నోజు రవికుమార్ చారి, విష్ణుసాగర్, సురేందర్ బాబు, అన్వర్, సాయిలీల, ఖాజా అజ్జు, మోనాచారి, గోపాలకృష్ణ, నరేందర్, వినోద్ చారి, న్యాయ నిర్ణేతలుగా ఏ.లక్ష్మి, బుచ్చమ్మ, సునీత, నారాయణమ్మ, కవిత, రేణుక, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడాధికారి జితేందర్‌కు సన్మానం

**గద్వాల జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకుని సీనియర్ క్రీడాకారుడు పి జితేందర్ ని జిల్లా క్రిడాదికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా, పి ప్రశాంత్ గౌడ్ తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సంఘం కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట రాములు, సీనియర్ క్రీడాకారులు సన్మానించారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని తెరు మైదానంలో స్వామి వివేకనంద చిత్ర పటానికి గద్వాల ఫుట్ బాల్ క్రిడాకారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మైదానంలో ఫుట్బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విజయకుమార్, బాలరాజు సార్, సీనియర్ క్రీడాకారులు తిరుమల్, ఇండిక శివ, జగన్, నవీన్, నాగేష్ బాబు, జగదీష్ పోలీస్, రాజారెడ్డి, బండల పాండు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**కొల్లాపూర్, జనవరి 12 ప్రభాతవార్త :** కొ ల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోనీ చుక్కా యిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మాచుప ల్లి కిష్టయ్య 6వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న మాచుపల్లి గణపతి వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని ప్రా థమికోన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన తండ్రి సర్పంచ్‌గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జనవరి 12న సేవా కార్యక్రమాలు చేపడుతున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఇమ్మానియేల్, హెడ్ మాస్టర్ శోభ రాణి, టీచర్‌లు శంకర్, బాలాజీ, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**జడ్చర్ల,జనవరి 12 ప్రభాతవార్త :** బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమయ్యాయి. ఈసందర్భంగా జడ్చర్ల పట్టణ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అఖిల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో హిందువులకు ఎక్కడ ఏ ఆపద వచ్చిన విశ్వహిందూపరిషత్ ముందు ఉంటుందన్నారు. హిందూ సంస్కృతి సం ప్రదాయాలను తెలియజేయాలని ఉద్దేశంతో మహిళలకు ముగ్గుల పోటీలు యువతకు పతంగుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటిబహుమతి రూ.5000 స్థానిక కౌన్సిలర్ నందకిశోర్ గౌడ్ అందజేయగా, రెండవ బహుమతి 3000 రూపాయలు, మూడవబహుమతి 2000రూపా యలను బిఅర్ఎస్ యువ నాయకుడు కోనేటి మురళి అందజేశారని పేర్కొన్నారు. న్యాయ నిర్ణేత లుగా కిరణ్మయి, రాధిక, పద్మలీల వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ బిజెపి నాయకుడు ఎడ్ల బలవర్ధన్ గౌడ్ రూ.500 అందజేశారు. కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ సంఘం నాయకులు జగపాల్ రెడ్డి, శ్రీధర్, రఘు, లావణ్య, నిఖిల్, సాయి, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, నియోజకవర్గ నాయకుడు బాలవర్ధన్ గౌడ్, శ్రీనాథ్, మల్లేష్, జగదీష్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# సహనశీలి స్వామి వివేకానంద


విగ్రహానికి పులమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి క్రైమ్ జనవరి 12 ప్రభాతవార్త :** స్వామీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా స్థానిక వివేకానంద చౌరస్తాలో స్వామి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్నరుగ్మతలను మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ఆత్మస్థయిర్యం కలిగించే ప్రసంగాలు చేసిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. విపరీతమైన కోరికలు ఆశలు కలిగిన వారికే దుఃఖం వస్తుందని దుఃఖం లేని సమాజం అంటే స్వార్థం లేని సమాజాని నిర్మించడమే లక్ష్యంగా వివేకానందులు వర్తన, పరివర్తన దిశగా సమాజాన్ని నడిపాడని కొనియాడారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, పలుస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం తిరుమల్, జాత్రు నాయక్, డాక్టర్ డ్యానియల్, స్టార్ రహీమ్, సూర్యవంశపు గిరి, చిట్యాల రాము, జోహెబ్ హుస్సేన్, హేమంత ముదిరాజ్, మంద రాము, పి.సురేష్, నాగరాజు, శివ, లక్ష్మణ్, అఖిలేందర్, ముని తదితరులు ఉన్నారు.

**వివేకానందుడి ఆశయాలను సాధించుకోవాలి**
**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జనవరి 12 ప్రభాతవార్త :** యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని ఆయన తెలిపారు. వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని సూచించారు. ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని, ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్, టెలికం సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, చీర్ల సత్యం, వెంకటేష్, విభూది నారాయణ, నక్క రాములు, ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**యువతరం మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి**
**వివేకానందునుకి నివాళులు అర్పించిన మాజీ చైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్**

**గద్వాల,జనవరి 12 ప్రభాతవార్త :** యువతకు స్ఫూర్తి ప్రధాత, తన అపార మేధస్సుతో దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్ తిరుమలేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితతిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరై రాజీవ్ మార్గ్‌లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ సరిత మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యువతరం మేల్కొండని యువతకు సరిత పిలుపునిచ్చారు. వివేకానంద స్వామి అడుగుజాడల్లో నడచి రేపటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని సరిత సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఆయా మండల సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వివేకానందుడి జీవితం ఆదర్శనీయం**
**మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

**మక్తల్, జనవరి 12 ప్రభాతవార్త :** నేటి తరం యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శనీయమని, యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక అభివృద్ధికి ముందుకు సాగాలని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ శ్రేణులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు ఆనంద్ గౌడ్, చెన్నయ్య సాగర్, కావలి తాయప్ప, ఫయాజ్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా స్వామి వివేకానందుడి 162వ జయంతి వేడుకలు**
**వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల,మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్**

**భూత్పూర్,జనవరి 12,ప్రభాతవార్త :** దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల యువతకు స్ఫూర్తి ప్రదాతగా ఆదర్శంగా నలిచిన మహా మేధావి, తాత్వికవేత్త ఆచార్య నరేంద్రనాథ్ దత్త(స్వామి వివేకానందు)డి 162జయంతి వేడుకలు ఆదివారం భూత్పూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ ఇతర నాయకులు భూత్పూర్ చౌరస్తాలోని స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ స్వామి వివేకానందుడు 12 జనవరి 1863లో కోల్‌కతాలో జన్మించారని, వివేకానందుడు తన సూక్తులు, ప్రభోదాలతో దేశ, విదేశా ల్లోని యువతకు స్ఫూర్తి,ఆదర్శ ప్రదాతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్ గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మేకల సత్యనారాయణ, గొడుగు వెంకటరాజు, సత్తూర్ అశోక్‌గౌడ్, జాకీర్, ఫనియొద్దిన్, బాల్‌రెడ్డి, నత్తూర్ తిరుపతయ్యగౌడ్, మాజీ సర్పంచి అంజనేయులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో..** భారత జనతా పార్టీ(బీజేపీ) ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకుని భూత్పూర్ చౌరస్తాలోని వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివేకానందుని సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్తూర్ సత్తయ్యగౌడ్, లిక్కి హరినాథ్‌గౌడ్, టి నరేందర్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇతర నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, సత్తూర్ అశోక్ గౌడ్, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మేకల సత్య నారాయణ, తూము శ్రీనివాస్‌రెడ్డి, మొహ్మద్ సాధిక్, పులుగుర్ల మల్లేష్ పాల్గొన్నారు.

**ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు**

**కొత్తకోట జనవరి 12 ప్రభాతవార్త :** యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు కొత్తకోట పట్టణ కేంద్రంలో ఆయా పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, పీజే బాబు, మాజీ ఎంపీపీ గుంత మోనిక, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, కౌన్సిలర్లు భరత్ భూషణ్, ఖాజామైనొద్దీన్, అయ్యన్న, రవీందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నాగన్న, వెంకట్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, బోయోజ్, మిషేక్, సుభాష్, గాడిల ప్రశాంత్, నెహ్రూ, యాదగిరి, ప్రశాంత్, నభి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి**
**మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి**

**కోయిలకొండ ,జనవరి 12 ప్రభాతవార్త :** సమాజంలోని యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి సూచించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కోయిలకొండలో రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకు నడిచాయన్నారు. వివేకానందుడు యువతకు స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. దేశ ప్రతిష్టతను విశ్వవ్యాపితం చేసిన గొప్ప మహనీయుడు వివేకానందాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి కృష్ణ, మాజీ జెడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, వ్యాపారవేత్త ఖాజీపూర్ బచ్చిరెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ నేతలు శ్రీనివాస్ రెడ్డి, డి నారాయణ గౌడ్, షమీం, సిరాజుద్దీన్, మోహిన్ ఖాన్, పానుగంటి నగేష్, టీవీ కాజా, రామాంజనేయ యువజన సంఘం సభ్యులు టి శ్రీనివాసులు, బి వెంకట్ నారాయణ, లక్ష్మీనారాయణ గౌడ్, పులి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

**స్వామి వివేకానంద జయంతి యువజన దినోత్సవ వేడుకలు**

**మూసాపేట్, జనవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని జానంపేట గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జానంపేట గ్రామ యువకుడు మాలేల శ్రీధర్ గౌడ్ తన వంతు సహాయంగా గ్రామం నుంచి ఉద్యోగరీత్యా వేరే ప్రాంతాలకు టూవీలర్లపై ప్రయాణిస్తున్నటువంటి యువకులకు హెల్మెట్లను ప్రధానం చేశారు, గ్రామంలోని శివాలయం, వేణుగోపాలస్వామి ఆలయంలో టెంపుల్ బెల్ అనే పరికరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది, ఈ పరికరం ద్వారా ప్రతి గంటకు గంట నాదము, ఒక భగవద్గీత శ్లోకము సమయము తెలుపబడుతుంది. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి మాలల శశిధర్‌గౌడ్‌ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జానంపేట గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

**ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి**

**మద్దూర్, జనవరి 12 ప్రభాతవార్త:** మద్దూరు మండల కేంద్రంలో ఆదివారం రోజు స్వామి వివేకానంద 162 వ జయంతిని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భవాని శంకర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరానికి స్వామి వివేకానందుని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర చారి విజయ్ కుమార్ నరసింహ వివేకానంద యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న మాజీ చైర్మన్ సరిత



వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


పూలమాలలు వేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి


వివేకానంద జయంతి లో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు**

**ఉప్పునుంతల, జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానందుని 162వ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఘనంగా నిర్వహించారు. పోచమ్మ చౌరస్తాలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు మేడమోని కాశన్న , చింత గాళ్ళ మల్లయ్య, కానిస్టేబుల్ విష్ణు, గుద్దటి వెంకటయ్య, పరుశ రాములు, నామని జగదీష్, తోళ్ళ మహేష్ యాదవ్, మదనాగుల శ్రీశైలం పాల్గొన్నారు. నవాబుపేటలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

**యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి**
**విగ్రహ దాత బిజెపి వెంకటయ్య**

**నవాబుపేట, జనవరి 12 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ వివేకానందుని అడుగుజాడల్లో నడిచి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధికారి ప్రతినిధి జనంపల్లి దుశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నవాబుపేట గ్రామంలోని ఎర్రసత్యం చౌరస్తాలో ఏర్పాటుచేసిన వివేకానందుని నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో నవాబుపేట యువజన గ్రామ ప్రజా ప్రతినిధులు బిజెపి వెంకటయ్య యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన 162వ స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో భాగంగా మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనుంపల్లి దుష్యంత్ రెడ్డి నవాబుపేటలో వివేకానందుడి ప్రతిమను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గాండ్ల శంకరయ్య కిట్టుదొర, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య యువజన అధ్యక్షులు నీలకంఠం, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసిరామ్ నాయక్, నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్, ప్రజా ప్రతినిధులు బంక అంజన్ యాదవ్, బంక వెంకటయ్య, వాసు యాదవ్, రవీందర్, సురేష్, ఆనంద్, రాజేష్, గ్రామ అధ్యక్షులు మండల ప్రజా ప్రతినిధులు, యువజన అధ్యక్షులు యువజన సంఘాల సభ్యులు యువకులు పాల్గొన్నారు.

**ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు**

**ఇటిక్యాల, జనవరి 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాతర్ల గ్రామంలోని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్లా. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశం కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగ ముని, లింగన్న, నరసింహారెడ్డి, బాలకృష్ణ, ఆంజనేయులు, తిమ్మప్ప, వెంకటేష్, రామకృష్ణ మహేష్, నరేష్, పరశురాం, రాజు, రంగన్న, నరసింహులు, నవీన్, శివ, రాముడు, పరిపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉచిత నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం

**12 వేల కోట్లు చెల్లిస్తున్న ప్రజా ప్రభుత్వం**
**1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళల భాగస్వామ్యం**


పాలెం గ్రామంలో సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేస్తున్న డిప్యూటీ సీఎం

**బిజినేపల్లి,జనవరి 12 ప్రభాతవార్త:** రైతులకు, వ్యవసాయానికి అందిస్తున్న ఉచిత కరెంటుకు సంబంధించి ఏడాదికి రూ. 12 వేల కోట్ల ప్రజా ప్రభుత్వం రైతుల పక్షాన విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తిమ్మాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి, నరసాయిపల్లి, పాలెం గ్రామాల్లో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచితంగా 200 యూనిట్ల కరెంటును గృహ జ్యోతి పథకం ద్వారా గత మార్చి ఒకటి నుంచి ఇస్తున్నామన్నారు. డిస్కంలపై భారం పడకుండా ప్రతినెల ప్రజా ప్రభుత్వం విద్యుత్ శాఖకు ఈడబ్బును చెల్లిస్తున్నదన్నారు. గత ప్రభుత్వ హాయంలో ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే రైతులు ఎంతో ఇబ్బంది పడాల్సి వచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చేశామన్నారు. పైరవీలు లేకుండా, దళారుల బెడద లేకుండా అవసరం ఉన్నచోట అడిగిన రైతులకు సకాలంలో ట్రాన్స్ ఫార్మర్‌లు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతులకు, విద్యుత్ అవసరాలు ఉన్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కావలసిన సామాగ్రిని రూపాయి ఖర్చు లేకుండా, ఎలాంటి పైరవీ లేకుండా అందజేయడానికి కావలసిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ముందుకు పోతున్నామని వివరించారు. 108 తరహాలో విద్యుత్ శాఖలు 1912 కాల్ నెంబర్లు తీసుకొచ్చామని చెప్పారు. విద్యుత్‌శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారం కొరకు వినియోగదారులు 1912 నెంబర్ కు కాల్ చేసి సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఏడాదికి 20వేల కోట్లు, ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, హెచ్ఇఎస్ కంపెనీ ఎండి ఐ.వీఆర్ కృష్ణంరాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తా


ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తా అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మున్నూరు కాపు ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల సంఘం మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో, పాల్కొండలోని అనంత మారుతిఫంక్షన్ హాలులో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, క్రీడాకారులకు అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు క్రీడాకారులకు అవార్డులు అంద జేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను క్రీడా కారులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు, పిల్లలు చదువుతోపాటు ఏదైనా నైపుణ్యంలో శిక్షణ పొందాలని సూచించారు. విద్యానిధికి దుంకుడు శ్రీనివాస్ ఒకరోజు జీతం రూ. 4141 చెక్కును ఎమ్మెల్యేకి అందజేశారు, మున్నూరుకాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 25 లక్షల రూపాయలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుంకుడు శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, ఏర్పుల నాగరాజు, కె.పురుషోత్తం రెడ్డి, పాకాల వెంకటయ్య, హన్మంతు రెడ్డి, దుంకుడు శ్రీనివాస్, బుక్క స్వామి, సత్యనారాయణ, కోరమోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తాం

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**వార్డుల్లో హలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు కమ్యూనిటీ హాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వార్డు నెంబర్ 3లో రూ. 191.90 లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం,హైమాస్ట్ విద్యుత్ దీపాలు ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. వార్డు నెంబర్ 5లో రూ.110.35 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 17వ వార్డు, దొడ్డలోనిపల్లిలో రూ.81.60 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు కమిటీ హాల్ నిర్మాణానికి ఎస్టిమేట్స్ తయారు చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్లలో అభివృద్ధిని పట్టించుకోలేదని, కప్పులు, సాసర్లు పెడితే అభివృద్ధి కాదని విద్య వైద్య మౌలిక వసతుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్‌ను విద్యాహబ్ గా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ జంగమ్మ, పాపారాయుడు, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, హకీం , మోయిస్, ఫయాజ్, సంజీవరెడ్డి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం..చేసేదే చెబుతాం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మంచి పేరు తీసుకురచ్చేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు.మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ కు ఒక పెద్ద చరిత్ర ఉందని, గత ప్రభుత్వంలో గిరిజన రైతులను హింస చేసిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అలాంటి ప్రాజెక్టును ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేయడం అందుకు కావలసిన నిధులు మంజూరు చేయడం 11 నెలలోనే పూర్తి చేయడం చాలా సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు డా. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల నివారణకు నిధులను మంజూరు చేశారని, విద్యుత్ ఉప కేంద్రాలకు శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో 6 కోట్లు రూపాయలను మంజూరు చేసి కేటాయించింది మాత్రం నాలుగు కోట్లేనని, ప్రజా ప్రభుత్వం వచ్చినా అనంతరమే 26 కోట్లకు పెంచి జీవో ఇచ్చి 11 మాసాల్లోనే పూర్తి చేశామని ఆయన గుర్తు చేశారు. షాయిన్ పల్లి తండాకు చెందిన గిరిజన యువతి కి ఎంబిబిఎస్ చదవడానికి 40 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని డిప్యూటీ సీఎంతో అందజేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, హెచ్ఇఎస్ కంపెనీ ఎండి ఐ. వి. ఆర్ కృష్ణంరాజు, ఇరిగేషన్ ఈఎన్సీ విజయభాస్కర్ రెడ్డి, ఎస్సి ఏఎస్ఎన్ రెడ్డి, ఈ ఈ పార్థసారథి, డి ఈ వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పథకాల అమలుకు సన్నద్ధం కావాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చేర్పులు, తొలగింపులు కూడా చేయబడతాయన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లు...**

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఇంటి నిర్మాణ స్థలం కలిగి ఉన్నవారు, అద్దె నివాసంలో ఉండేవారు అర్హులని,ఆర్‌సిసి,ఇటుక గోడలు లేకుండా రేకుల షెడ్డు, గుడిసెలు ఉన్నవారికి, యువ వితంతువులు, భూమి లేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు, వికలాంగులకు ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన ప్రజాపాలన దరఖాస్తులలో సొంత స్థలాలు లేని వాళ్ళకు కూడా ఇండ్లు కేటాయించబడతాయని అన్నారు. ధ్రువీకరణ ప్రక్రియ ఈ నెల 15న పూర్తి చేయాలని,ఎంపిడిఒలు,మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయాలని, ఈ నెల 16 నుండి 20 వరకు జాబితా ప్రదర్శన, ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలలో చదివి ఆమోదం పొందాలని అన్నారు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని,అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ నాలుగు పథకాల అమలుకు సంబంధించి ఈ నెల 16న జిల్లా ఇన్చార్జి మంత్రి,జిల్లా మంత్రి ,ఉమ్మడి మహబూబ్ నగర్‌కు చెంది నఎం.పి.లు ఎం.ఎల్.సి.లు,ఎం.ఎల్. ఏ.లతో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, జెడ్పి సీఈవో వెంకట రెడ్డి, డిఆర్డిఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## పాలమూరు ప్రాజెక్టు

# ఐదేండ్లలో పూర్తి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి భాగం..**



డిప్యూటీసీఎంతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నీళ్లు పారిస్తామన్నారు. పాలమూరు జిల్లాకు త్రాగు, సాగు నీరు అందించడానికి, కృష్ణా నదిలో ఉన్న ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవడానికి ఎంత ఖర్చు చేయడానికి అయినా ప్రజా ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకం, అసంపూర్తిగా మిగిలిపోయిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకమును పూర్తి చేసి పాలమూరును కోనసీమగా మార్చడమే ఏకైక లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని వెల్లడించారు. నార్లపూర్ భూ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వకుండా 123 జీవో ద్వారా పరిహారం ఇచ్చి గత ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. 2013 సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల్లో ముంపునకు గురవుతున్న గ్రామాలకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని సంపూర్ణంగా అమలు చేస్తామని, భూసేకరణ కు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను బట్టి నిధులను విడుదల చేస్తామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఉమామహేశ్వర, చెన్న కేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను ప్రజా ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మార్కండేయ ఎత్తిపోతల పథకానికి తొలుత 76 కోట్ల కేటాయించిందని మళ్లీ రివైజ్ చేసి 86 కోట్లకు పెంచిందని అందులో కేవలం 6 కోట్లు సాంక్షన్ చేసి నాలుగు కోట్లు విడుదల చేసి ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యత క్రమంలో ఈ ప్రాజెక్టు పూర్తి కోసం నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామన్నారు. పాలమూరు జిల్లాలో యువత ఉపాధికి కావలసిన అన్ని సహాయ సహకారాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ప్రకటించారు. సీఎల్పీ నేతగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చానని,. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రజా ప్రభుత్వానికి పాలమూరు జిల్లా ఎంతో ప్రీతి పాత్రమన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధి చెందితే యావత్తు తెలంగాణ రాష్ట్రం సంతోషపడుతుందన్నారు. రూ.4 కోట్లు విడుదల చేసి మార్కండేయ ఎత్తిపోతల పథకమును పూర్తి చేశామని, బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రజలను మోసం చేసిందన్నారు.

# కులవృత్తిని కాపాడేందుకు వ్యాపారులకు అండగా క్షేత్రస్థాయిలో..

- సేవాగుణం ఆర్యవైశ్యులకే సాధ్యం
- రాజకీయాలలో ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యం పెరగాలి
- అంగరంగ వైభవంగా వాసవి క్లబ్ ప్రమాణస్వీకారం



వాసవీక్లబ్ నూతన చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త:** సంపాదించిన వాటిలో పేదలకు సేవా కార్యక్రమాల ద్వారా ఖర్చు చేసే గుణం ఆర్యవైశ్యులకే అధికంగా ఉందని, క్షేత్రస్థాయిలో వారు చేసే వ్యాపారాలకు రాజకీయ నాయకులు సహాయ సహకారాలు అందించాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కోరారు. జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ 23వ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మరియు సినీ యాక్టర్ మా అసోసియేషన్ సభ్యులు సిల్వర్ కేజీఎఫ్ పసునూరి శ్రీనివాసులుతో పాటు పలువురు క్లబ్ జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ నూతన అధ్యక్షులుగా అర్థం లలిత సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శులు గుంత లక్ష్మిశేఖర్, కోశాధికారులు మిడిదొడ్డి నాగచంద్రిక దయానంద్‌లను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు రీజియన్ చైర్మన్లు ఉపాధ్యక్షులుగా మల్లిపెద్ది రమేష్, కంచర్ల శ్యాంసుందర్, పాలాది యాదయ్య, విజయభాస్కర్, సంబు శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దర్శి రాజయ్య, మహంకాళి, ప్రకాష్, మలిపెద్ది చంద్రశేఖర్, ఆగిరి వెంకటేష్, వీఆర్వోలుగా హకీం కిషోర్, ఆకారపు రామ్మోహన్, సహాయ కార్యదర్శిగా రాజ్ కుమార్, మోహన్, మహేష్, చంద్రశేఖర్, ప్రవీణ్, విరాట్, రాము, ఉజ్వల్, చందు, రాఘవేందర్, విజయ్, పాండు, బాదం పరమేష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్య అతిథులతో పాటు వీ108 ఏ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ, మల్టిపుల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్‌లు క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు రాబోయే రోజుల్లో నూతనంగా చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వ్యాపారంలో రాణించేందుకు ఎంతో శ్రమను పడుతూ సంపాదించిన వాటిలో ఎంతో కొంత పేదలకు సహాయం చేసే గుణం ఆర్యవైశ్యులకే ఉందని అన్నారు. ఆర్య వైశ్యులు రాజకీయ రంగాల్లో కూడా రాణించాలని నియోజకవర్గంలో 4 డైరెక్టర్ పోస్టులే కాదు రాబోయే రోజుల్లో మున్సిపల్ చైర్మన్ కూడా ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. కల్వ సుజాత మాట్లాడుతూ రాజకీయ నాయకులు చిరు వ్యాపారులకు అండగా నిలవాలని, నేడు వ్యాపార కులంలోకి అన్ని వర్గాలు ప్రవేశించడం ద్వారా అనేకమంది ఆర్య వైశ్యులు జీవనోపాధిని కోల్పోయారని గుర్తు చేశారు. క్రమశిక్షణకు మారుపేరుగా మారిన ఆర్యవైశ్యులు అంతర్జాతీయ స్థాయిలో కూడా సేవలు అందించేందుకు వాసవి క్లబ్‌ను ఏర్పాటు చేసి విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలలోకి కూడా ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యం పెరగాలని. రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న సందర్భంలో కూడా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మంత్రి రోశయ్య 16 సార్లు బడ్జెట్ను ప్రవేశపెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులకు పదవులు అందిస్తే ఆ పదవులకు వన్నె తేవడంతో పాటు సొంత ఆస్తులను కూడా వెచ్చించి సేవలు అందిస్తారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యంతో ముందుకు సాగితే అన్ని విజయాలే సాధించవచ్చని అన్నారు. తాము ఆర్యవైశ్యులకు అనేక సందర్భాలలో అండగా నిలిచామని, భవిష్యత్తులో కూడా వ్యాపారాలలో ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని, సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని, ఎప్పుడూ తనని కలిసిన వాసవి క్లబ్ పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ కార్యదర్శి కోదండరాములు, కండే కృష్ణ, వైస్ గవర్నర్ కలిమిచెర్ల రమేష్, రీజియన్ చైర్మన్ చిగుళ్లపల్లి రమణ కుమార్, జోన్ చైర్మన్ కొండూరు లక్ష్మణ్, క్యాబినెట్ సహాయ కార్యదర్శులు డివి నారాయణ, బాదం నరేందర్, బాదం శివకుమార్, డిస్టిక్ ఇంచార్జ్ దంతుశంకర్, జిల్లా కోఆర్డినేటర్ గంధం ప్రసాద్, రివిజన్ సెక్రెటరీ చిగుళ్లపల్లి జ్యోతి, వాసవి క్లబ్ ప్రోగ్రాం ఇన్చార్జి మరియు చార్టెడ్ ప్రెసిడెంట్ వాస రమేష్‌బాబు, జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా ఇన్చార్జ్ వాస రాఘవేందర్, బొడ్డు వెంకటరమణతో పాటు మిడిదొడ్డి శ్రీదేవి, వనితా క్లబ్ మాజీ అధ్యక్షురాలు కందికొండ గీత, బాలాజీ, సాయిబాబా, బాదం శ్రీను, కండే సాయి, శంకర్‌తో పాటు కౌన్సిలర్లు బాదం సునీత, కొండూరు లలిత, వాసవి క్లబ్ వనితా క్లబ్ ఉపాధ్యక్ష సహాయ కార్యదర్శి కోశాధికారులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయలి

**బిజెపి రాష్ట్ర సభ్యులు తల్లోజు ఆచారి**



**కల్వకుర్తి,జనవరి 12 ప్రభాతవార్త:**యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, ముఖ్యంగా నేటి యువత అయినను ఆదర్శంగా తీసుకొని అయిన జీవత చరిత్ర పుస్తకాలను చదివి ఉన్నతంగా రాణించాలని బీజేపీ రాష్ట్ర సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ లను తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ పదవులు తీసుకున్న వాళ్ళు దానికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదని ఆయన జోస్యం చెప్పారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూరేడ్ల శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దన్నోజు నరేష్‌చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్‌రెడ్డి, శివకుమార్, మండల, పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం :మాధవరావు

**ఖిల్లాఘణపురం జనవరి 12 ప్రభాతవార్త :** జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం టి యు డబ్ల్యూ జే ఐ జే యు కృషి చేస్తుందని జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి మాధవరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ పిలుపుమేరకు స్థానిక ఎంఈఓ కార్యాలయం ఆవరణలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జిలు కే రాజేందర్, వెంకట్ గౌడ్ విజయ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాలో అత్యంత పటిష్టమైన బలమైన సభ్యులు గల యూనియన్ ఐజేయు ఉందన్నారు. జర్నలిస్టుల కోసం నిరంతరం కృషి చేసే నాయకత్వం వనపర్తి జిల్లాలో ఉందని చెప్పారు. గత పది సంవత్సరాలుగా జిల్లాలో ఎన్నో కార్యక్రమాలకు వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. యూనియన్ కోసం ఎవరైతే కష్టపడి పని చేస్తారో వారికి యూనియన్ లో తగిన ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఘణపురం మండలంలో ఒకే మాట ఒకే యూనియన్ అన్న పట్టుదలతో మార్గదర్శకంగా నిలిచిందని చెప్పారు. మండలంలో జర్నలిస్టులంతా ఐక్యతతో యూనియన్ సభ్యత్వాన్ని జిల్లా నాయకుల చేతుల మీదుగా స్వీకరించారు. అనంతరం మండల కమిటీ ఎన్నికలు జిల్లా నాయకుల పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఏ కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా టి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏ సత్యనారాయణ, కార్యదర్శిగా డి విజయ్, కోశాధికారిగా కే శాంత కుమార్, సలహాదారులుగా కే సాయిలు, కె బాలరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సామాజిక సేవలో రెడ్డిలు పునరంకితమవుదాం

**- రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వెల్దండ, జనవరి 12 ప్రభాతవార్త:**సామాజిక సేవలో రెడ్డిల పాత్ర అమోఘమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్లో ఆదివారం పాలమూరు రెడ్డి సేవా సమితి, కల్వకుర్తి నియోజకవర్గం రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను రెడ్డి సంఘం అధ్యక్షులు పసుల శేఖర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డిలు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రెడ్డిలు తనంతట తాను ఎదుగుతూనే సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్ని విధాల సహకరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘ భవన నిర్మాణానికి ముందుకు రావాల్సిందిగా రెడ్డి సంఘ సోదరులను కోరారు. వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి తనవంతుగా రూ.5లక్షలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్వత్‌రెడ్డి రూ.10 లక్షల రూపాయలతో పాటు మరి కొంతమంది రెడ్డి భవన నిర్మాణానికి ముందుకొచ్చారు. వారందరిని కమిటీ ఆధ్వర్యంలో అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బండెల రాంచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి విజితారెడ్డి, సురేందర్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డితో పాటు నియోజకవర్గ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మి నరసింహస్వామి ఉత్సవాలు



లక్ష్మినరసింహ స్వామి దేవాలయం

**వీపనగండ్ల జనవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని సంగినేనిపల్లి గ్రామ సమీపంలోని గుట్టల్లో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఉత్సవాలు సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నారెడ్డి, రామిరెడ్డి ,ధనుంజయ ,పందెం భాస్కర్ రెడ్డి ,తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ప్రతి సంవత్సరము మాదిరిగా ఈసారి కూడా మంగళవారం నిర్వహించే ఉత్సవాలకు గాను అన్ని రకాల వసతులను భక్తుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరు కావడం జరుగుతుందని వారు తెలియజేశారు. నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించి అవసరమైన బీటీ రోడ్డు, సీసీ రోడ్డు వేయించడం జరిగిందని వారు తెలిపారు. నువ్వు ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం జరుగుతుందని అంతేగాక పలక భజనలు కోలాటాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**అయిజ జనవరి 12 ప్రభాతవార్త :**మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సంకాపురం ,సిందనూరు గ్రామాలలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జయంతిని పురస్కరించుకొని పలుస స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని కె బి ఎస్ బ్యాంక్ సమీపంలో స్వామి వివేకానంద చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఆయనను సాధించుకున్నారు. అలాగే పట్టణంలోని శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవాలయం వర్ణనలో నిర్వహిస్తున్న అయిజ ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులు, నిర్వాహకులు స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు మాల మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సింగల్విండో అధ్యక్షుడు సంకాపురం రాముడన్న, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుష్ప నరసింహ రెడ్డి కొట్టం కళాశాల ప్రిన్సిపల్ సిద్ధార్థ, ఆర్గనైజర్ నవదీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశ దిశనిర్దేశం చేసిన మహానుభావుడు అని యువతకు ఆదర్శప్రాయుడని ప్రపంచ దేశాలలో ఆయన పర్యటన చేసి ఆధ్యాత్మిక సంస్కృతిక ,సాంప్రదాయ, సంఘ కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం చేసిన ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయా గ్రామాల స్వామి వివేకానంద యూత్ ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులకు బంపర్ ఆఫర్

**అత్యధిక మార్కులతో పాసైన విద్యార్థులకు ఫ్లైట్లో తిరుపతి ఉచిత ప్రయాణం.. ప్రకటించిన బికెఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి**

**మక్తల్ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త:** మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను తన సొంత ఖర్చులతో విమానంలో తిరుపతికి తీసుకువెళ్లి దర్శనం చేయించి, తిరిగి స్వస్థలాలకు చేరుస్తారని బికేఆర్ ఫౌండేషన్ అధినేత గవినోళ్ల బాలకృష్ణారెడ్డి ప్రకటించారు. ఆసక్తిగా విన్న విద్యార్థులు ఈసారి తప్పకుండా అందరూ కూడా అత్యధిక మార్కులు సాధిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మోటివేషన్ కలిగిస్తూ స్ఫూర్తిదాతగా వారి భవిష్యత్తుకు మంచి పునాదులు ఉండాలని మీరు దృఢ సంకల్పంతో చేస్తున్న ఈ కృషికి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటుపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

**వెల్దండ,జనవరి 12 ప్రభాతవార్త:**దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని గుండాల గ్రామంలో వెలిసిన అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఆదివారం విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి లను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో ప్రత్యేక పూజలు వారిచే నిర్వహించారు. దేవాలయాల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నారని, మన ప్రాంతంలో ఉన్న అన్ని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పరుస్తామని అన్నారు. కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, చైర్మన్ సందీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, నాయకులు మోతిలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, సంజీవ్‌యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్, అలీ,ఎర్రశ్రీను ముదిరాజ్, రమేష్, కృష్ణ ముదిరాజ్, పాలకవర్గం సభ్యులు మల్లేష్ ముదిరాజ్, అరుణ్‌నాయక్, అంజయ్యతో పాటు ఉన్నారు.

## విజేత నాగర్ కర్నూల్ జట్టు

**రన్నర్‌గా భద్రాద్రి కొత్తగూడెం**

**విజయవంతంగా ముగిసిన ప్రీమియర్ లీగ్**

**మహబూబ్‌నగర్, జనవరి 12 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణ ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నిర్వహించిన ఫోటో గ్రాఫర్ ప్రీమియర్ లీగ్ విజయవంతంగా ముగిసింది. విన్నర్‌గా నాగర్ కర్నూల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్లు, రన్నరప్‌గా భద్రాది జిల్లా కొత్తగూ డెం వారు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ వెంకటేష్, మైత్రి యాదయ్య, మహబూబ్నగర్ పట్టణ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజి, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి గోపాల్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి నరసింహ, ప్రధాన కార్యదర్శి హరీష్ కోశాధికారి బాలచందర్ ఫోటోగ్రఫీ అసోసియే షన్ సలహాదారులు లక్ష్మినారాయణ, శివరాజ్, నరసప్ప, నుసురత్ , క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజర్స్, పాలమూరు పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## చక్రాపూర్ పొలమేర

## మైసమ్మ ఘనంగా పూజలు

**మూసాపేట్, జనవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని చక్రపూర్ గ్రామ శివారులో పొలమేరా మైసమ్మకు ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు ఆటోయూనియన్‌సభ్యులు అందరూ కలిసి అమ్మవారికి గొర్రె పొట్టేళ్లను నైవేద్యంగా సమర్పించి పూజలు చేసి ముక్కులు తెచ్చుకున్నారు చక్రపూర్ గ్రామప్రజలు ఎక్కడ వెళ్లిన అమ్మవారిని మొక్కుకొని వెళ్తే అన్ని పనులు సవ్యంగా జరిగి నిక్షేపంగా మళ్లీ ఊరు చేరుకుంటామని గ్రామస్తులు నమ్మకం అంత నమ్మకంగా మాగ్రామస్తులను అమ్మవారు కాపాడు తుందని గ్రామ పెద్దలు అంటున్నారు.ఈకార్యక్రమంలో చక్రపూర్ యువజన సంఘసభ్యులు ఆటోయూనియన్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**బిజినేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన గుంపాల అంజనేయులు అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్ పరామర్శించారు. పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేసి భరోసా కల్పించారు. ఇంటి యజమానిని కోల్పోయి తీవ్ర మనోవేధనతో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఎంపీటీసీ సంఘంజిల్లా మాజీకన్వీనర్ మంగివిజయ్, వసంతాపూర్ మాజీసర్పంచ్ బుచ్చన్న,మంగి విల్సన్, ఎమ్మార్పీఎస్ నాయకుడు కరిగళ్ళ ధశరథం, నాగేంద్రం, సుధాకర్, మంగి రాజు ఉన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**గుడేబల్లూరులో యువజనోత్సవం వేడుకలు**

**కృష్ణ, జనవరి 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా, కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ వెంకటేష్ మాట్లాడుతూ, స్వామీ వివేకానంద మనదేశానికి చేసిన సేవ మరువలేనిదని, ఏ దేశానికి వెళ్లినా మన దేశ గొప్పతనాన్ని చాటి చెప్పేవారని, మన సనాతన ధర్మాన్ని ప్రపంచమంతా వ్యాప్తి చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు.ఆయన ఒక్కోమాట ఈతరం యువతకు ప్రేరేపణ కలిగిస్తుంటాయన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, హిందూ సంఘాలు, మండల పోలీస్ శాఖ వారు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాల జాతీయ నేతకు శుభాకాంక్షలు

## తెలిపిన మాల మహానాడు సంఘం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12 ప్రభాతవవార్త :** హైదరాబాద్ హైటెక్ సిటీలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య 65వ జన్మదినం సందర్భంగా మహబూబ్‌నగర్ తణుకు చెందిన మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో పూలదండలు వేసి కేక్ కట్ చేయించడం జరిగింది. అనంతరం ఘనంగా సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మాల మహానాడు 2025 క్యాలెండర్‌ని జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బారాములు, వైస్ ప్రెసిడెంట్ బ్యాగరి శ్రీనివాసులు,కార్యదర్శి గోకం చెన్నయ్య, ఉమ్మడి జిల్లా నాయకులు బ్యాగరి చెన్నకేశవులు, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి.బి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కరెంటు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.